# ఏపీలో వైద్య విద్యకు డాక్టర్ చంద్రశేఖర్ కృషిచేయాలి

**- మాజీ ఎంపీ టీజీ వెంకటేష్**

**కర్నూలు విద్య, మే 4, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో వైద్య విద్య అభివృద్ధికి హెల్త్ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ డా.చంద్రశేఖర్ కృషిచేయాలని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ కోరారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్‌గా ఇటీవలే నియమితులయిన సీనియర్ కార్డియాలజిస్ట్ డా.చంద్రశేఖర్ మాజీ ఎంపీ టీజీ వెంకటేష్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన హెల్త్ యూనివరి ్శటి వైస్ ఛాన్సులర్ పదవి కర్నూలుకు చెందిన వైద్యునికి దక్కడం రాయలసీమ వాసుల గర్వకారణమన్నారు. డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ తన వృత్తి గత జీవితంలో ప్రతి సందర్భంలోను టీజీ వెంకటేష్ ఆశీస్సులు తనకు లభించడం తన అదృష్టమన్నారు. ఈకార్యక్రమంలో కర్నూలు హార్ట్ ఫౌండేషన్ సభ్యులు నాగేశ్వరబాబు, వాసుదేవ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు సబ్ డివిజన్ పరిధిలో కోర్టు కేసులపై సమీక్ష సమావేశం

**: ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్**

**ఆత్మకూరు,మే04,ప్రభాతవార్త:**
సబ్ డివిజన్ పరిధిలో పోలీసు స్టేషన్‌లలో కేసుల వివరాలను సంబందించిన అన్ని సీసీ టిఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు వివరాలను పొందపర్చాలని ఆత్మకూరు డిఎస్పీ ఆర్. రామాంజి నాయక్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని పోలీసు సబ్ డివిజన్ పరిధిలో కోర్టు కేసుపై సమీక్ష సమావేశానికి నిర్వహించారు. ఈ సందర్బంగా డిఎస్పీ మాట్లాడుతూ కేసులకు సంబందించిన వివారాలను వేగవంతంగా దర్యాప్తు చేసి పురోగతి అందరికి ఉపయోగపడేలా పోలీసు సేవలు చేయాలని తెలిపారు. పెండింగ్ కేసులు లేకుండా కోర్టు పోలీసులు పెండింగ్‌లో ఉన్న అని ్న కోర్టు బెయిలబుల్, నాన్ బెయిలబుల్ వారంటీలను ఎక్ ్సకూట్ చేసుకునే విదంగా ఉండాలని సూచించారు. తప్పని సరిగ్గా కోర్టు కేసులు పెండింగ్‌లో లేకుండా చూసుకునే విదంగా ఎస్ఐ, సిఐలు, సిబ్బంది ఎప్పటికప్పుడు వివరాలు ఉన్నతాధికారులకు అందించే విదంగా ముందుకు రావాలనీ సమీక్ష సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని కోర్టు పోలీసులు, డిఎస్పీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రశాంతంగా.. నీట్ యూజీ పరీక్షలు

**● 98.10 శాతం విద్యార్థులు హాజరుజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**







**కర్నూలు, మే 04, ప్రభాతవార్త :**
జిల్లాలో నీట్ యూజీ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని, 98.10 శాతం విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరైనట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఆదివారం నగరం లోని సిల్వర్ జూబ్లీ కళాశాల మరియు క్లస్టర్ యూనివర్సిటీ లలో నీట్ పరీక్ష లు జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కర్నూలు నగరం లోని 16 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష లు నిర్వహించడం జరిగిందన్నారు.. ఈ పరీక్షకు మొత్తం 4466 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, ఇందులో 4381 విద్యార్థులు పరీక్ష కు హాజరు కాగా 85 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, 98.10 శాతం విద్యార్థులు నీట్ పరీక్ష కు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు.. అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు..

**పకడ్బందీగా ఏర్పాట్లు..** నీట్ యూజీ 2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. నీట్ యూజీ పరీక్షలకు సంబంధించి గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నీట్ యూజీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై చీఫ్ సూపరింట ెండెంట్లు, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, పోలీస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 16 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాలన్నీ కర్నూలు నగరం లోనే ఉన్నాయన్నారు. పరీక్షకు మొత్తం 4466 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్లో విధానంలో పరీక్ష జరుగుతుందని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 1 30 గంటల తరువాత విద్యార్థులను అనుమతించరని తెలిపారు..ప్రతి 4 కేంద్రాలకు ఒక జిల్లా అధికారిని నియమించామని, ఏ ఒక్క చిన్న సంఘటన కూడా జరగకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రానికి ఒక సిఐ లేదా ఎస్ఐ స్థాయి పోలీసు అధికారిని నియమించడం జరిగిందన్నారు.. అలాగే సెంటర్ అబ్జర్వర్ ను కూడా నియమించా మన్నారు.. చీఫ్ సూపరింటెండెంట్ లకు ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ విధించి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని తహసీల్దార్లు, పోలీసు అధికారులను ఆదేశించారు. కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్ష పేపర్లను పోలీసు సహకారంతో తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే తాగునీటి వసతి, తగిన వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు..జిల్లా అధికారులు సెంటర్లను విజిట్ చేసి సౌకర్యాలన్నీ ఉన్నాయా లేదా అని పరిశీలించాలన్నారు.. నీట్ యూజీ నియమ నిబంధన లను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం నీట్ యూజీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది.



## ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్షలు

**- జిల్లాలో 1,144 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు : జిల్లా కలెక్టరు**



**నంద్యాల, మే 4, ప్రభాతవార్త ప్రతినిధి**
జిల్లాలో నాలుగు పరీక్షా కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టరు జి.రాజకుమారి ఆదివారం తెలిపారు. నీట్‌పరీక్షలు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు కొనసాగాయన్నారు. విద్యార్థులను 11గంటల నుంచే పరీక్షాకేంద్రాల్లోకి అనుమతించారని, లోపలికి అనుమతించే క్రమంలో విద్యార్థినీ విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించారన్నారు. జిల్లాలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాల్లో 1,176 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1,144 మంది హాజరు కాగా 32 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారన్నారు. నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల పరీక్షాకేంద్రంలో 360 మంది విద్యార్థులకు గాను 351మంది, బస్టాండు సమీపంలోని గవర్నమెంట్ భాలికల హైస్కూల్ కేంద్రంలో 216మందికి గాను 211 మంది, టెక్కె ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 240మంది విద్యార్థులకు గాను 231మంది విద్యార్థులు(97.27శాతం)హాజరైనట్లు కలెక్టరు తెలిపారు.

## ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినా.. పట్టించుకునే నాథుడే లేడు..!

: పోల్‌టూ.. పోల్ హెల్పర్‌ను గ్రామము నుంచి బదిలీచేయండి
: పోల్‌టూ పోల్ హెల్పర్ వద్దని అదికారులకు రైతుల మొర
: రైతులదృష్టిలో వుంచుకుని ఇద్దరు హెల్పర్లను నియమించండి
: లక్ష్మాపురం గ్రామ రైతులు జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి



**పగిడ్యాల, మే 4, ప్రభాతవార్త**
నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామంలోని వ్యవసాయబావుల వద్ద పంటపొలాలకు సాగునీరు అందించేందుకు విద్యుత్ సరఫరాకు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ (20కెవి) మార్చి 22వతేదీన పోల్‌టూ పోల్ (హెల్పర్) మహేష్ పరిశీలించి ట్రాన్స్ ఫార్మర్ కాలిపోనందున మరమ్మతు చేయించి మరొక ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తాననీ చెప్పారనీ, అయితే మార్చి నెల నుండి ఇంతవరకు పట్టించుకొన్న పాపానపోలేదనీ రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. పోల్‌టూ పోల్ (హెల్పర్) మహేష్‌ను మాగ్రామము నుండి బదిలీచేయాలనీ జిల్లా అధికారులకు రైతులు మొరపెట్టుకుంటున్నారు. ఆదివారం రైతులు నర్సింహులు, పెద్ద ఆంజనేయులు, రామస్వామి, కొమారి శ్రీనివాసులు, వెంకట రమణ, చిన్న ఆంజనేయులు విలేఖరులతో మాట్లాడుతూ ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయినందున మరొక విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తాననీ చెప్పారనీ ఇంతవరకు తెచ్చిన దాఖలాలు లేవన్నారు. ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయినందున మరొక ట్రాన్స్ ఫార్మర్ ద్వారా వ్యవసాయ బావుల కింద ఉన్న పంటపొలాలకు సాగునీరు అందించేందుకు లోడ్ ఎక్కువై కాలిపోయే అవకాశం వున్నందున ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలనీ నెత్తిన నోరుపెట్టుకుని చెప్పినా ఫలితం శూన్యం అన్నారు. పనిచేయని పోల్‌టూ పోల్ (హెల్పర్)మహేష్ మాకు వద్దని రైతుల సంక్షేమం కోసం పనిచేయకుండా కాలయాపన చేసుకుంటూ తమ జీవితాలతో చెలగాడం అడుతున్నారన్నారు. మిరపనార్లు పోసుకునేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ట్రాన్స్ ఫార్మర్ కాలిపోతే తమ పరిస్థితి ఏమిటని అధికారులను ప్రశ్నిస్తున్నారు. "మూల్గె నక్కపై తాటికాయపడ్డ" చందంగా రైతుల పరిస్థితి నెలకొందన్నారు. ఇండ్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తామనీ చెప్పి రూ.2వేలు, రూ.3 వేలు వసూలు చేసి ఇంతవరకు మీటర్లు ఏర్పాటు చేయలేదనీ జంబులయ్య వాపోయారు. పోల్‌టూ పోల్ హెల్పర్ మహేష్ గురించి ట్రాన్స్ కో ఏఇ దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకుంటామనీ చెప్పారు కానీ తీసుకోలేదన్నారు. 11 కెవిలైన్ ఎల్‌టిలైన్ విద్యుత్ సరఫరా అయ్యేచోట ఎల్‌టిలైన్ వద్ద పోల్ వాలిపోయింది, ఎప్పుడు కూలిపోతుందో తెలియదనీ, సఫోర్టుపోల్ తెచ్చి నెలరోజులు అయినా పట్టించుకోలేదనీ 700లకు పైబడి రైతుల వ్యవసాయ బావులకు విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. రైతు కొమర శ్రీనివాసులు కౌలుకు 10ఎకరాలు మండ్లెం రస్తాకు కల్లు కృష్ణయ్య పొలంలో ట్రాన్స్ ఫార్మర్‌కు సర్వీస్ వైరు లేదు మరమ్మతులు చేసేందుకు పోల్‌టూ పోల్ (హెల్పర్ )కు రూ.10వేలు అడుగుతే రూ. 5వేలు ఇచ్చామనీ సంవత్సరమైనా స్పందన లేదన్నారు. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి తక్షణమే పోల్‌టూ పోల్ (హెల్పర్) మహేష్‌ను బదిలీ చేయడంతోపాటు పోల్‌టూ పోల్ (హెల్పర్స్) ఇద్దరిని రైతుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకుని నియమించాలనీ జిల్లా ట్రాన్స్ కో అధికారులను రైతులు కోరారు.
వివరణ : లక్ష్మాపురం పోల్‌టూ పోల్ (హెల్పర్) మహేష్ పై వస్తున్న ఆరోపణలపై పగిడ్యాల ఇన్‌చార్జ్ ట్రాన్‌కో ఎఇ క్రాంతి కుమార్‌ను వివరణ కోరగా రైతుల నుండి ఫిర్యాదులు వచ్చాయనీ అతనిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామనీ తెలిపారు.

## దారుణ హత్య..!



**రుద్రవరం, మే 4, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన రుద్రవరం-అప్పనపల్లె ప్రధాన రహదారి మధ్యలో యంగన్నమామిడిచెట్టు సమీపంలో రుద్రవరం మండలంలోని పెద్దకంబలూరు గ్రామానికి చెందిన బోయరమేష్(25) అనే వ్యక్తిని ఆదివారం రాత్రి 8గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు హత్యచేశారు. కత్తులతో పొడిచి అతికిరాతకంగా హత్య చేశారు. రక్తపుమడుగులో పడి ఉన్న మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించారు. హతునికి వివాహమై ఆరునెలలైంది. భార్య గర ్భణీ. హత్యచేసిన వారు ఎవరు, ఎందుకు హత్యచేశారు అన్నది తేలాల్సి ఉంది. ఘటనా స్థలాన్ని రుద్రవరం ఎస్ఐ వరప్రసాద్, సిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు, సిరివెళ్ల ఎస్ఐ చిన్న పీరయ్య, ఎఎస్ఐ భూపాల్‌రెడ్డిలు పోలీస్ సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించారు. హత్యపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి వాస్తవాలను వెలుగులోనికి తెచ్చి నిందితులను పట్టుకుంటామని ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు.



## జింక మృతి..

**మిడుతూరు మే 4 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మిడుతూరు విద్యుత్ సబ్స్టేషన్ నుండి సుంకేసుల గ్రామానికి వెళ్లే రహదారి పక్కన పొలంలో మృతి చెందిన జింకను గుర్తించారు. జింక భాగం దెబ్బతినగా కుక్కలే దాడి చేసి ఉంటాయని పలువురు అంటున్నారు. విషయం తెలుసుకున్న డిఆర్‌ఓ తాహీర్ జింక మృతి పట్ల దర్యాప్తు చేపట్టారు.



# అంతా..మా ఇష్టం..!

**చట్టాలు ఎన్ని వచ్చినా అక్రమార్కులకు చుట్టాలుగానే మారుతున్నాయి. అక్రమాలను అరికట్టాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో అవినీతి పరుల ఆగడాలు మూడు ఇటుకలు..ఆరు బట్టీలుగా కొనసాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా ఇటుక బట్టీలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. భూ పరిరక్షణ చట్టం 129-12 లో పేర్కొన్నట్లుగా వ్యవసాయానికి పనికి రాని భూముల్లో ఇటుక బట్టీలు నిర్వహించాలి. అయితే గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్దంగా పంట భూముల్లోనే ఇటుకల బట్టీలు ఏర్పాటు చేస్తున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ఇటు అధికారులకు, అటు చోటా నాయకులకు మామూళ్లు చెల్లించి అడ్డదారుల్లో బట్టీలు నిర్వహిస్తూ అంతా ..మా ఇష్టం అన్నట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. తమ ఇటుక దందా వ్యాపారం కాపాడుకోవడం కోసం కొంతమంది ఇటుక బట్టీల వ్యాపారులు కూటమి పార్టీ లో చేరి నిబంధనలకు విరుద్దంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తూ సోమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.**

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఇటుకల బట్టీలు
- నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
- నోటీసులతో సరిపెడుతున్న ఉన్నతాధికారులు
- కన్నెత్తి చూడని జిల్లా అధికారులు





**ఎమ్మిగనూరు క్రైం, మే 04 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు మండలంలోని పట్టణ శివారులో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీ వ్యాపారులు దందా నిర్వహిస్తున్నారు. రోజు రోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఇటుక బట్టీలు కార్మికుల బతుకులను చిద్రం చేస్తుండడంతో పాటు జీరో వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు సమాచారం. అక్రమంగా వ్యాపారం నిర ్వహిస్తున్న వ్యక్తులు బట్టీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయడంలో నిర ్లక్ష్యం వహిస్తున్నారు. కొందరు ఏలాంటి అనుమతులు లేకుండా వ్యాపారం కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారులు నిబంధనలు ఉల్లంఘించినప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మిగనూరు పట్టణ శివారులో, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మొత్తం 30కు పైగా ఇటుక బట్టీలు నడుస్తున్నట్లు సమాచారం. అయితే స్థానిక అధికారులు మాత్రం బట్టీల వైపు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారే తప్ప ఇటుకల బట్టీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.?

**-యథేచ్ఛగా వ్యాపారం..!**
ఎమ్మిగనూరు పట్టణ శివారు, మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా బట్టీలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములకు వినియోగిస్తే నాలా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వ్యాపారులు పన్నుల చెల్లింపును పట్టించుకోవడం లేదు. కాలుష్య నియంత్రణ, భూగర్భ జల వనరులు, పంచాయతీలు, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కొందరు ఏలాంటి అనుమతులు లేకుండానే వ్యాపారులు సాగిస్తున్నారు. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ చురువులు, వాగులు, ప్రభుత్వ స్థలాల నుంచి ఇటుకలకు అవసరమైన మట్టిని సేకరిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వానికి ఏలాంటి రాయల్టీ చెల్లించడం లేదని తెలుస్తోంది. దాదాపు లక్షలు విలువ చేసే...

● వివరాలు 2లో

**- ముందే హెచ్చరించాం.. శేషాఫణి (తహశీల్దార్ ఎమ్మిగనూరు)**

గత కొన్ని నెలల క్రితం ఎమ్మిగనూరు మండల పరిధిలోని ఇటుకల బట్టీల నిర్వహకులతో తహశీల్దార్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించి అన్ని శాఖల నుంచి అనుమతులు పొంది..కార్మికులకు మౌళిక వసతులతో పాటు వారికి కనీస వేతనం ఇవ్వాలని హెచ్చరించడం జరిగింది. ఇందులో ఇటుకల బట్టీల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు, మౌళిక వసతులు, కాలుష్య నియంత్రణ, కార్మిక శాఖ, భూగర్భ జల వనరులు, పంచాయతీలు, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ ఇలా అన్ని శాఖల నుంచి ఇటుకల బట్టీల అనుమతుల గురించి ఆరా తీయడంతో పాటు వాటి నఖలు కాఫీలను అందచేయాని తెలపడం జరిగింది. ఇందులో ఏవరైన నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తే వెంటనే అన్ని శాఖల నుంచి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, లేని పక్షంలో వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.


(ఫైల్‌ఫోటో)

## ప్లాస్టర్ అఫ్ పారీస్ తరిమికొడదాం

**- మట్టి వినాయక విగ్రహాలకు జై కొడదాం**
**- భూమిపూజ సమావేశంలో బీసీ ఇందిరారెడ్డి**
**- శాశ్వత వినాయకఘాట్ నిర్మాణానికి మంత్రి ఆమోదం**

**బనగానపల్లె, మే 4, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలో రానున్న వినాయకచవితి ఉత్సవాల్లో పర్యావరణ పరిరక్షణకు ముప్పు తెచ్చే ప్లాస్టర్ పారీస్ వినాయక విగ్రహాలకు స్వస్తిపలికి మట్టి విగ్రహాలను మాత్రమే వాడాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డిలు పిలుపునిచ్చారు. ఆదివారం బనగానపల్లె పట్టణంలోని కొండపేట శ్రీవెంకటేశ్వరస్వామి పునఃనిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశలో ఆమె మాట్లాడారు. ప్లాస్టర్ అఫ్ పారీస్‌తో చేసిన విగ్రహాలను నిమజ్జనం రోజున చెరువుల్లో వేయడం దా ్వరా నీరు కలుషీతమై దాని ప్రభావం మనం తినే ఆహారంపై చూపుతుందన్నారు. పర్యావరణానికి ముప్పుతెచ్చే ప్లాస్టర్ అఫ్ పారీస్ వాడకాన్ని తగ్గించేందుకు ఈఏడాది వినాయక చవితి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను వాడాలని గణేష్ మండల కమిటీ తీర్మాణించిందన్నారు. ఇదే సందర ్భంగా పట్టణంలో కూడ ప్రతి ఒక్కరు తమ ఇళ్ళల్లో వినాయక చవితి రోజు వినాయక ప్రతిమలను కొలువు ఉంచి పూజలు చేయడం ఆచారంగా ఉందన్నారు. అయితే ఈ ఏడాది తాను సొంత ఖర్చుతో అందరికి అవసరమైన చిన్న వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేస్తామని హామి ఇచ్చారు. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి కైప చెరువు శాశ్వత వినాయక ఘాట్ నిర్మాణం చేపట్టాలని కోరగా ఆయన తప్పకుండా తన సతీమణి ఇందిరమ్మ కోరిక నెరవేరుస్తానని అన్నారు.



# అంతా..మా ఇష్టం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మట్టిని ఇటుకల బట్టీలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పాటు అటవీ ప్రాంతం నుండి కట్టెలను సేకరించి ఇటుకలను కాల్చడానికి వినియోగిస్తున్నట్లు సమాచారం. కొన్ని ఇటుకల బట్టీలు రోడ్డు పక్కనే ఏర్పాటు చేసుకొవడంతో ఇటుకలను కాల్చేటప్పుడు వచ్చే పొగ, దుమ్ము వల్ల వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడ చోటు చేసుకున్నాయి.

**-కార్మికులకు దక్కని భరోసా..!**

ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులకు ఏలాంటి భరోసా లేకుండా పోయింది. ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ డబ్బులకు తీసుకువచ్చి వారితో వెట్టిచాకీరి చేయించుకుంటున్నారు. ముందుగా కొంత డబ్బు వారికి అడ్వాన్స్‌గా ఎరవేసి తక్కువ వేతనంతో ఎమ్మిగనూరు పట్టణంలో పుట్టగొడుగుల్లా వెలసిన ఇటుకల బట్టీల్లో పని కల్పిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పనిచేసే ప్రతి కార్మికుడికి, కార్మికురాలికి బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీయాలి. కార్మికులు ఎక్కడైతే పనిచేస్తారో అక్కడ రేకులతో షెడ్డు నిర్మాణం, స్నానం చేయడానికి మరుగుదోడ్లు తాత్కలికంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కార్మికుల పిల్లలు చదువుకు దూరంగా కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వారానికి ఒకసారి ఖర్చుల కోసం సామాగ్రికి కొంత డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. నెల తరువాత వారు పనిచేసిన వేతనానికి చెందిన డబ్బులు చేతికి లేదంటే వారు తీసిన బ్యాంకు ఖాతాలోకి తప్పనిసరిగా జమచేయాలి. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇటుకల బట్టీల వ్యాపారంపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకొవాల్సిన అవసరముంది. కాని ఇటుకల బట్టీల వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇటుకల బట్టీ యాజమాన్యం ఆడిందే ఆట..పాడిందే పాటగా తయారైయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎమ్మిగనూరు పట్టణ శీవారులో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇటుకల బట్టీలపై చర్యలు తీసుకొవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆదోని మున్సిపాలిటీ మాదే..

**- మరలా వచ్చే ప్రభుత్వం మాదే.. - ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి**

**- మున్సిపాలిటీ వర్కర్లకు, కొంతమంది అధికారులకు హుకుం జారీ చేసిన వైసిపి నాయకులు**

**ఆదోని అర్బన్,మే 4,ప్రభాతవార్త**

ఆదోని నియోజకవర్గంలో మరల రాబోయేది తమ అధికారమేనని వీటిని దృష్టిలో పెట్టుకుని ఒళ్లు దగ్గర పెట్టుకొని తాము చెప్పినట్లు చేయాలని కొంతమంది వైసిపి నాయకులు మున్సిపాలిటీ వర్కర్లకు, కొంతమంది అధికారులకు హుకుం జారీ చేసినట్లు పెద్దఎత్తున పుకార్లు వినపడుతున్నాయి. వివరాల్లోకి వెళితే ఆదోని నియోజకవర్గంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో కూటమి అభ్యర్థి బిజెపి నాయకులు గెలవడం జరిగింది. గెలిచింది కూటమి నాయకులైన మున్సిపాలిటీలో వైసిపికి గట్టి బలం ఉంది. ఈ నేపథ్యంలో వైసిపికి సంబంధించిన మున్సిపల్ చైర్ పర్సన్ వైసిపికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారనే నెపంతో అవిశ్వాస తీర్మాణం పెట్టి కౌన్సిలర్ల ద్వారా చైర్మన్‌ను గద్దె దింపారు. అయితే ఇది ఇలాగే వదిలేస్తే మున్సిపాలిటీలో తమ పట్టు కోల్పోతున్నామని ముందు ఆలోచనతో వర్కర్లను, కొంతమంది అధికారులను పిలిపించి ఖబడ్దార్ తాము చెప్పినట్టు చేయాలని లేనిపక్షంలో మీ స్థానాలలో వేరే ఒకరిని నియమించే పరిస్థితి ఏర్పడుతుందని వర్కర్లను బెదిరించినట్లు పుకార్లు షికార్లు చేస్తునా న్నయి. మున్సిపాలిటీ వర్కర్లకు సంబంధించిన అటెండెన్స్ రిజిస్టర్‌ను తీసుకొని మరి అటెన్‌డెన్స్ మేమే వేస్తామని బెదిరించినట్లు తెలుస్తోంది. ఇది విన్న కొంతమంది వర్కర్లు ఇదేమిటని ఇంతలా భయభ్రాంతులకు గురిచేయడం ఏంటని వారికి వారే తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తుంది. నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే ఉన్న మున్సిపాలిటీలో మాత్రం వైసిపి నాయకులదే హవా నడుస్తుంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# టిడిపి సీనియర్ నేత గడ్డంనాగరాజు మృతి

**ఆలూరు రూరల్, మే 4, ప్రభాతవార్త**



ఆలూరు పట్టణ టిడిపి సీనియర్ నాయకులు గడ్డంనాగరాజుస్వామి(70)ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు. హఠాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలోపే మృతిచెందారు. నాగరాజు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వారు. మృతుడికి భార్య మార్తమ్మ, కుమారుడు కిరణ్ ఉన్నారు. నాగరాజు మృతికి ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ, రాంనాథ్‌యాదవ్, ఎబిసి కెనాల్ డిసి చైర్మన్ నగరడోనకిష్టప్ప, మండలకన్వీనర్ అశోక్, టిడిపి నాయకులు నరసప్ప, నారాయణ, కొమ్ముురామాంజనేయులు, మద్దురంగ, సోమశేఖర్, హనుమప్పలు ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేస్తూ ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

# సిల్వర్‌జూబ్లి సంబరాల్లో పూర్వ విద్యార్థుల ఆనంద సందడి

**-25 సంవత్సరాలు తరువాత విద్యార్థి దశ మధురస్మృతులను గుర్తుచేసుకున్న పూర్వ విద్యార్థులు**

**-గురువుల ఆశీస్సులతో ఆనంద సందడి**



**-నందివర్గం హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం**



**బనగానపల్లె, మే 4, ప్రభాతవార్త:** మండలంలోని నందివర్గం హైస్కూల్‌కు చెందిన 1999-2000 పూర్వ విద్యార్థుల అపూర్వ సమేమ్మళనం ఆదివారం జరిగింది. 25 సంవత్సరాల తరవాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు విద్యార్థి దశలో వారికి మధురస్మృతులుగా నిలిచిన పలు అంశాలను గుర్తుచేసుకున్నారు. 1999-2000 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు మళ్లి ఒక్కచోట చేరారు. కళ్ళనిండా ఆనందం, పేదాలపై చిరునవ్వులు, మనసునిండా మధురమైన జ్ఞాపకాలతో అనాటి స్నేహబంధాన్ని మరోసారి గుర్తుచేసుకున్నారు. ఈప్రత్యేకమైన కలయికకు అనాటి గురువులు పక్కీరారెడ్డి, ఎస్వీ కృష్ణారెడ్డి, కుమార్ బాబు, ఓబుల్‌రెడ్డి, కృష్ణమూర్తి, రాజు, భాస్కర్‌రెడ్డి, రామిరెడ్డి వంటి వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. తమ కళ్ళముందే ఎదిగిన శిష్యులు నేడు ఉన్నత స్థానాల్లో ఉండడం చూచి వారి ఆనందానికి అవధులు లేవు. పోలీస్ అధికారులుగా, బ్యాంకు మేనేజర్లుగా, ల్యాబ్ అఫీసర్‌లుగా ఇలా వివిధ రంగాల్లో తమదైన ముద్ర వేసుకున్న విద్యార్థులను చూసి ఉపాధ్యాయులు గర్వంతో ఉప్పొంగి పోయారు. ఈస్మృతుల వేడుకల్లో దాదాపు 85 మంది పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తమవంతు సహాయంగా పాఠశాల గ్రౌండ్ అభివృద్ధి కోసం రూ.80 వేలు విరాళం అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇది కేవలం ఒక సాధారణ సమావేశం కాదు. ఒక తరగతి గదిలోని విద్యార్థుల మధ్య ఉన్న అనుబంధానికి గురువుల పట్లవారికున్న గౌరవానికి, పాఠశాల పట్ల వారి బాధ్యతకు నిదర్శనంగా నిలిచింది. తరగతి గదుల్లో చేసిన చిన్ననాటి అల్లర్లును గుర్తుచేసుకుంటూ ఒకరినినొకరు హత్తుకున్నారు. గురువులకు పాదాభివందనం చేసి వారి ఆశీస్సులు పొందారు. ఈ అపూర్వ కలయిక తమ హృదయాల్లో ఎప్పటిక ఒక మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుందని పూర్వ విద్యార్థులు సంతోషంగా తెలిపారు.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు,మే04,ప్రభాతవార్త**



శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు శ్రీభద్రకాళి నృత్య కళాక్షేత్రం, వరంగల్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వినాయకకౌత్వం, శివపాదమంజీరనాధం, నాగేంద్ర హంయ,శివతాండవం,పార్వతీ కల్యాణం తదితర గీతాలకు సామల సదాశివుడు, శ్రీవర్షిణీ, కీర్తిక, మహిత,వైష్ణవి తదితరులు నృత్యప్రదర్శన చేసారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ,బుర్రకథ,సం ప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# ఈనెల 7న నిర్వహించే పోతూలూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలను విజయవంతం చేయండి

**రుద్రవరం, మే 4, ప్రభాతవార్త**



ఈనెల 7న నిర్వహించే కాలజ్ఞాన రూపకర్త శ్రీమద్విరాట్ పోతులూరా వీబ్రహే మ్మంద్రస్వామవి ఆరాధన మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు ఏదుల బ్రహ్మానందంరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలోని భాస్కరనందీశ్వరస్వామి ఆలయప్రాంగణంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నిర్మించి 13సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఇందులో భాగంగా బుధవారం జరిగే వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాల సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులందరికీ తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ ఏర్పాటుచేశామన్నారు. మండలపరిధిలోని ఆయా గ్రామాల్లోని ప్రజలు, భక్తులు ఆరాధన ఉత్సవాల్లో అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రాహూల్‌గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

**- కాంగ్రెస్‌పార్టీ బనగానపల్లె ఇంచార్జి బాలుయాదవ్**

**కోవెలకుంట్ల, మే 4, ప్రభాతవార్త**



రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి పిలుమేరకు బనగానపల్లె నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి బాలుయాదవ్ నాయకత్వం కోవెల కుంట్ల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో యువ నేత రాహూల్‌గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దేశన జనగణనతో పాటు కులగణ జన జరుపడానికి కేంద్రప్రభుత్వం దిగి వచ్చే విధంగా ఉద్యమం చేసి పార్లమెంటు సాక్షిగా పార్లమెంటు వెలుపల ప్రతిపక్షనాయకుడిగా భారత్ జోడోయాత్ర, భారత్ జోడో గోన్యాయ యాత్ర ద్వారా 95శాతం ప్రజలకు సమానత్వ, సామాజిక ఆర్థిక రాజకీయఫలాలు ఈ కులగణన ద్వారా సాధించినందుకు రాహుల్‌గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కా ంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు జేజేలు పలికారు.

# సెలవులలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి

**-ప్రదానోపాధ్యాయుడు సుబ్బరాయుడు**



**రుద్రవరం, మే 4, ప్రభాతవార్త :** సెలవుల్లో తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలని రుద్రవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రదానోపాధ్యాయులు సుబ్బరాయుడు సూచించారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ పిల్లలను ఈతకు బావులు, కుంటలకు పంపరాదన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పిల్లలను ఇంటిదగ్గర ఉండేలా చూసుకుని జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులు పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని, కొందరు ఫెయిల్ అయ్యారని బాధపడవద్దన్నారు. ఎలాంటి అఘాయిత్యాలు చేసుకోవద్దని కోరారు. పిల్లల చేతికి మోటారుబైకులు ఇవ్వవద్దని, దూరప్రాంతాలకు ఇతరుల వెంట పంపరాదన్నారు. తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉంచుకోవాలని ఆయన సూచించారు.

# అధిక ఫీజులకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం

**-ఫీజుల నియంత్రణ కమిటీ తక్షణమే ఏర్పాటు చేయాలి**

**-మోడీ గారు రాష్ట్రానికి రావాల్సిన యూనివర్శిటిలు ఎక్కడ**

**-ఏఐఎస్ఎఫ్**




**కర్నూలు విద్య, మే 4, ప్రభాతవార్త:** అధిక ఫీజులకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్దం ఉన్నామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఏఐఎస్ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక సిఆర్ భవన్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభించుకున్న విద్యాసంస్థలు అధిక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇది తెలిసి కూడ తెలియనట్లు డిఈఓ, ఆర్ఐఓలు ఉండడం బాధకరమన్నారు. అడి మ్రషన్లతో పాటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు కూడ అమ్ముతూ రూ.8 వేల నుండి రూ.25 వేల వరకు వసూలు చేస్తున్నారని ఇది చట్టరీత్యా నేరమన్నారు. తక్షణమే ఇటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రత్యక్ష అందోళనలు పాఠశాలల ముందు చేస్తామని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి వచ్చి అమరావతిని ప్రారంభిస్తున్నామని చెప్పి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ చేతిలో చాక్లెట్ పెట్టి రాష్ట్రం మొత్తం సప్పరించండి అనేవిధంగా చెప్పెసి వెళ్లిపోవడం బాధకరమని రాష్ట్రానికి రావాల్సినటువంటి 11 విశ్వవిద్యాలయాల ఊసేఎత్తకపోవడం, అభివృద్ధికి సంబంధించి, విద్యకు సంబంధించినటువంటి ఊసే మాట్లాడకపోవడం బాధకరమేసిందన్నారు. వెనకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ గురించి మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. ఎన్టీయే కూటమి ఎన్నికల హామిల్లో భాగంగా పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జివో నం.77ని రద్దుచేయాలని, మెడికల్ విద్యార్థులకు శాపంగా మారిన 107, 108 జీవోలను రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి సి ఆశోక్, నగర సహాయ కార్యదర్శి మధు, ఉపాధ్యక్షులు బాలాజీ, నగర నాయకులు సమీర్, అబ్దుల్లా, సామేల్, వీరాంజనేయులు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# భానుముక్కలలో ఫిల్టర్ చేయకుండా మురికినీరు కొళాయిలకు సరఫరా...

**- త్రాగేందుకు కాదు గదా...వాడుకునేందుకు కూడ పనికిరాని నీరు...**

**- గత నెలరోజులుగా ఇదే పరిస్థితి...ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు**

**పాములపాడు (రూరల్), మే 4,ప్రభాతవార్తః**



పాములపాడు మండలం భానుముక్కల గ్రామానికి గత నెలరోజులుగా కొళాయిలకు మురికినీరు సరఫరా చేయడంతో గ్రామప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామానికి వెలుగోడు రిజర్వాయర్ నుండి త్రాగునీరు ఫిల్టర్‌చేసి గ్రామానికి పంపాల్సి ఉంది. కానీ గత నెల రోజులుగా ఫిల్టర్ చేయకుండా మురికినీరు పంపడంతో గ్రామ ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. ఈ మురికినీరు పశువులు కూడ తాగేందుకు పనికిరావు, మరో పక్క వాడుకునేందుకు కూడ పనికిరావడం లేదు. ఈ నీటితో స్నానం చేస్తే దురద, అలర్జీ వస్తుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. వేసవి కాలం కావడంతో బావుల్లో భూగర్బ జలాలు ఇంకిపోయి అట్టడుగు లోతులో నీరు ఉండడంతో గ్రామ ప్రజలు వాడుకునేందుకు, తాగేందుకు, పశువులకు సైతం నీరు తెచ్చుకునేందుకు పలు అవస్థలు పడుతున్న పరిస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి ఇప్పటికైనా వెలుగోడు నుండి వచే ్చ నీటిని ఫిల్టర్ చేసి భానుముక్కల గ్రామానికి పంపిణి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీకి తీర్మానం

**నంద్యాల, మే 4, ప్రభాతవార్త ప్రతినిధి**



నంద్యాల అవోపా కార్యాలయం నందు ఆదివారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో రూ.60వేల వడ్డీలేని రుణాల పంపిణీతో పాటు ఆర్యవైశ్య విద్యార్థినీ విద్యార్థులకు 2వేల నోటు పుస్తకాలను పంపిణీ చేయాలని తీర్మానించారు. ఈనెల 7న వాసవీమాత జయంతిని పురస్కరించుకుని రెండుచలివేంద్రాల్లో మజ్జిగను పంపిణీ చేస్తామన్నారు. పదవతరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు అందించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సముద్రాలమధుసూదనరావు, గౌరవాధ్యక్షులు గోపాలకృష్ణమూర్తి, కార్యదర్శి పెసలజనార్దనశెట్టి, ఉపాధ్యక్షులు విద్యాసాగర్, విద్యానిధి అధ్యక్షులు కాల్వసురేష్‌బాబు,హనుమంతరావు, వెంకటేశ్వరరావు, వై.మధుసూదన్, ప్రవీణ్, బొగ్గరపు పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధ్విచక్రవాహానాలపై పత్తి విత్తనాలు అమ్మకాలు

**- చోద్యం చూస్తున్న పర్యవేక్షించాల్సి అధికారులు**

పత్తికొండ,మే 4,ప్రభాతవార్త: పత్తికొండ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ధ్విచక్ర వాహానాలపై తిరుగుతు రైతులకు పత్తి విత్తనాలు అమ్ముతున్న పర్యవేక్షించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు, పట్టణంలో వ్యవసాయశాఖ అధికారులు ఉన్న కూడా విత్తనాల అమ్మకాలపై చర్యలు కరువయ్యాయి. అధికారులు ఉన్నారా లేదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్తానిక సంభంధిత డీలర్లు ఏవిత్తనాలు అమ్ముతున్నారు అవి ఎక్కడ నుండి వస్తున్నాయి, వాటిని డీలర్లు బిల్లులు లేకుండా పత్తి విత్తనాలు అమ్ముతు సొమ్ము చేసుకుంటున్న అధికారుల ఉదాసీనతపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వ్యవసాయశాఖ అధికారులు కార్యాలయానికి ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళుతారో తెలియని పరిస్థితి ఉందని ఎవరైన ప్రశ్నిస్తే సచివాలయాల తనిఖీలకు వెళ్ళామని రైతులకు చెబుతున్నారని దీంతో చేసేది ఏమిలేక రైతులు తప్పని పరిస్థితిలో ధిచక్ర వాహానాలపై విక్రయిస్తున్న పత్తి విత్తనాలను కొనుగోలు చేస్తున్నారని తెలిసింది. ఇందులో ఏదైన జరగకూడనిది ఏదైన జరిగితే రైతు పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేము. కావున ఇప్పటికైన సంభంధిత అధికారులు మండలంలో విచ్చల విడిగా లూజు విత్తనాలు విక్రయాలు జరుగుతున్నాయని రైతులు పూర్తిస్తాయిలో మోసపోక ముందే వాటిని అరికట్టాల్సిన భాధ్యత ఎంతైన ఉందని చర్చించుకుంటున్నారు.

# లీగ్ క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ

**: ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ వైద్యులు**


**: స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నా ను అభినందించిన ప్రముఖులు**



**ఆత్మకూరు మే 4 ప్రభాతవార్త** పట్టణంలో ఎన్టీఆర్ కేవీకే స్టేడియం లో ఆత్మకూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప విషయమని పట్టణ ప్రముఖ వైద్యులు ప్రసన్న లత మన్సూర్ బాషా తెలిపారు. ఆదివారం పట్టణంలోని క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేవీకే స్టేడియం లో జరిగిన ఫైనల్ మ్యాచ్ ముగింపు కార్యక్రమానికి విచ్చేసి గెలుపొందిన క్రీడా కారులకు బహుమతులు అంద చేశారు. క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపు ఓటములు సమానంగా తీసుకొనీ ఆడాలన్నరు క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడా ప్రాంగణంలో ఏటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా టోర్నమెంట్ నిర్వహించిన స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా బృందాన్ని అభినందించారు. త్వరలో వేసవి శిక్షణ శిబిరాలకు సంబందించి వేసవి శిక్షణ శిబిరాల (సమ్మర్ క్యాంప్) అవగాహన సదస్సులు సద్వినియోగం చేసుకోండి అన్నారు. గెలుపొందిన మొదటి బహుమతి విజేతలకు 50,000 రూపాయలు నగదు ద్వితీయ బహుమతి విజేతలకు 30,000 నగదు ట్రోఫీ అందజేశారు.వేసవి శిక్షణ శిబిరాలను అనుమతులు ఇచ్చిన రాష్ట్ర క్రీడా చైర్మన్ రవి నాయుడుకు నంద్యాల జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎం ఎన్ వి . రాజు కు కృతజ్ఞతలు తెలిపారు. స్పోర్ట్స్ చైర్మన్ పస్పిల్ మున్నా మాట్లాడుతూ టోర్నమెంట్ కి నగదు బహుమతులు ఇచ్చిన శాంతిరాం హాస్పిటల్ అధినేత శాంతి రాముడు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల కరస్పాండెంట్ తాజుద్దీన్ స్టేడియం ఇంఛార్జి జునైద్ బాషా,ఫిరోజ్, అసదుల్లా క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కోయింలకొండలో గంగమ్మదేవత గుడి ప్రారంభోత్సవ వేడుకలు

**గంగమ్మదేవతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్**



**క్రిష్ణగిరి,మే4,ప్రభాతవార్త**

మండల పరిదిలోని కోయిలకొండ గ్రామం శివారులో గంగమ్మదేవత గుడి ప్రారంభోత్సవ వేడుకలు ఆదివారం రోజు ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ధర్మకర్త నారయణ చొరవతో ఆలయ నిర్మాణం చేపట్టారు. ప్రజాప్రతి నిదులు,దాతలు,గ్రామస్తుల సహాయ సహకారాలు అందించటంతో గుడి నిర్మాణం పూర్తిచేసినట్లు తెలిపారు.కోయిలకొండ గ్రామనివాసి బోయిని నాగేశు ధ్వజస్తంభం నిర్మాణంనకు సహకారం అందించాడన్నారు.అలాగే ఆలయ నిర్మాణంనకు గ్రామస్తులు సహకరించినట్లు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే శ్యాంకుమార్ ఆలయ నిర్మాణంను పరిశీలించి ఇక్కడ త్వరలోనే కమిటీహాలు,కల్యాణమండ పం ఏర్పాట్లకు కృషి చేస్తామన్నారు.ప్రారంభోత్సవ వేడుకలు వేదమంత్రోచ్ఛరణ నడుమ సుగంధ ద్రవ్యాలతో గంధం మరియు వివిధ రకాల నెయ్యి తదితర వాటితో హోమం చే శారు.గంగమ్మదేవతకు సారె,చీర కుంకుమ,పసుపు,నానావిధ ఫల పుష్పాలతో నారికేళాది లతో అమ్మవారిని పూజించారు.ఈ వేడుకల్లో గ్రామస్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాలరాజు,గ్రామసర్పంచు లక్ష్మిఈశ్వ రయ్యగౌడు,చంద్రశేఖర్‌గౌడు,మాజీ సర్పంచులు క్రిష్ణయ్య,గంగప్ప,కొక్కునాగన్న,వీరభద్రయ్య,హోటల్ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకల్లో పాల్గోన్న భక్తులకు అన్నదా న వితరణ కార్యక్రమంను నిర్వహించారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి: డాక్టర్ రవికృష్ణ

**నంద్యాల టెక్కె, 04 మే, ప్రభాతవార్త:**



దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ గుర్రాల రవికృష్ణ పేర్కొన్నారు. నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా డాక్టర్ రవికృష్ణ, గౌరవ సలహాదారుగా వెదుర్ల రామచంద్రరావు, సలహా మండలి సభ్యులుగా డాక్టర్ మదుసూదన్‌రావు, ఏవీఆర్.ప్రసాద్, లాలిస్వామి, షేక్షావలిరెడ్డితో పాటు అధ్యక్ష కార్యదర్శులుగా ఎంపీవీ.రమణయ్య, రామలింగం, కోశాధికారిగా రామకృష్ణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా హనీఫ్‌ఖాన్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో డాక్టర్ రవికృష్ణ, రమణయ్యలు మాట్లాడుతూ అర్హత ఉన్న దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగ విద్యా అవకాశాలలో కోటా కల్పించినందుకు, అలాగే దివ్యాంగుల పెన్షన్‌ను పెంచినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అర్హత ఉన్న దివ్యాంగులకు పెన్షన్ అందించాలని, ఇళ్లస్థలాల కేటాయింపులో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో 5శాతం దివ్యాంగుల సంక్షేమానికి కేటాయించాలని కోరారు. దివ్యాంగుల స్వయం సహాయక గ్రూపులు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి అవకాశాలు పెంచాలని, దివ్యాంగులకు అవసరమైన పరికరాలను అందించాలని, దివ్యాంగుల రక్షణ చట్టంపై పోలీసు, ఇతర ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వం అవగాహన కల్పించి దివ్యాంగుల హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. రక్షణ చట్టంపై అవగాహన పెంచడానికి త్వరలోనే సదస్సులు ఏర్పాటు చేస్తామని, ప్రతినెలా దివ్యాంగుల కోసం సేవా కార్యక్రమాలు చేపడుతామని ప్రకటించారు. దివ్యాంగులకు ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారం కోసం నంద్యాల బాలాజీ కాంప్లెక్స్‌లోని కార్యాలయంలో సంప్రదించాలని వారు కోరారు.

# వైభవంగా.. కన్యకాపరమేశ్వరీ వజ్రోత్సవ వేడుకలు

**కోవెలకుంట్ల, మే 4,ప్రభారవార్త**

కోవెలకుంట్ల పట్టణంలోవేలసిన వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి మమాకుంబాభిషేకము వేడుకలు అదివారము ఉదయముంగా మొదలు అయ్యాయి. ఐదు రోజుల పాటు జరిగే ఈ వజ్రోత్స వ వేడుకలకు హంపీ పీఠాదిపది విద్యారణ్యభారతీ తీర్ధమహాస్వామి పెనుగొండ పీఠాదిపతి ప్రజ్ఞా సరస్వతి అద్వర్యంలో వేదపండితులు రుద్రాహోమం నిర్వహించారు. వాసవీ కన్యాకా పరేమేశ్వరీ అలయ నిర్మాణము జరిగి నేటికి 75 వసంతాలు పూరి ్తయిన సందర్భముగా ఈ వజ్రోత్స వ వేడుకలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు చెప్పారు. ఈ సందర్భముగా అమ్మవారికి మమాకుంబాభిషేకము ,చతుశష్టి కళార్చన కార్యక్రమాలను అంగంగా వైభవముగా చేపట్టారు. ఐదు రోజుల వజ్రోత్స వ వేడుకలకు ఒక రోజు, రాష్ట్ర మంత్రులు బిసి, జనార్ధనరెడ్డి టిజిభరత్‌లు కూడా పాల్గొననున్నారని చెప్పారు.



అదవారము మొదటి రోజు వజ్రోత్స వంలో అలయంలో గోపూజ, గణిపూజ, గంగాయానం .చండీ లక్ష్మిగణపతి రుద్ర హోమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో హపీ పీఠాదిపది విద్యారణ్య బారతి తీర్ధమహా స్వామి అద్యత్మిక ప్రసంగాలు, పెనుగొండ పీఠాదిపతి ప్రజ్ఞానంద సరస్వతి అద్యాత్మిక ప్రవచనలు కూడా చేయనున్నారు. అలాగే హపీ పీఠాదిపతి అద్వర్యంలో మాహకుంభాబిషేకము మహాపూర్ణాహూతి వాసవి మాత గ్రామోత్స వము చేయనున్నారు. మొదటి రోజున రుద్రాహోమంలో అర్యవైశ్య ప్రముఖులు కోవెలకుంట్ల మాజీ మార్కెట్ యాడు చైర్మన్ పెండేకంటి కిరణ్‌కుమారు దంపతులు అలాగే దేవి జువెలర ్స అదినేత పట్టన అర్యవైశ్య సంఘం ప్రసిడెంటు దేవీ సుబ్రమణ్యఅయన సోదరులు పెదేకంటి నాగరాజు దంపతులు అర్యవైశ్యయువజన సంఘం నాయకులు కర్యాటి అబిలాష్ వారి కుటుంబ సభ్యులు అలాగే కాలువ నాగేశ్వరరావు వారి సోదరులు కుటుంబ సభ్యులులతో పాటు అనేకులు హోమ క్షతువులో పాల్గోన్నారు.



# ఘనంగా భగీరథ మహర్షి జయంతి



**ఎమ్మిగనూర్ రూరల్ మే 4 ప్రభాతవార్త;** ఎమ్మిగనూరు ఉప్పర సగర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలను ప్రధాన కార్యదర్శి యు యం బాలాజీ , అధ్యక్షులు యూకే వీరేంద్ర అధ్యక్షతన ఉప్పర కళ్యాణ మండపం నందు శ్రీ శ్రీ భగీరథ మహర్షి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివారం ఈ సందర్భంగా అధ్యక్షులు వీరేంద్ర మాట్లాడుతూ ఉప్పర కళ్యాణ మండపం నుండి శ్రీ రామస్వామి దేవాలయం చేరుకొని శ్రీరామ స్వామి దేవాలయం సగర కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఊరేగింపుగా నీలకంఠేశ్వర స్వామి దేవాలయం , సోమప్ప సర్కిల్,గాంధీ సర్కిల్ మీదుగా ఊరేగింపుగా సగరుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ నందు బాలింతలకు పళ్ళు, పాలు, బ్రెడ్డు , పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండ్ల హరి జాయింట్ సెక్రెటర యు వై ఎల్లప్ప, కోశాధికారి యు ఏం మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యు ఏం చరణ్, యు రమేష్ యు వీరేష్ ఉప్పర కళ్యాణ మండపం మేనేజర్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వపు విద్యార్థుల సమ్మేళనం



**తుగ్గలి,మే 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామలింగయ్యపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పూర్వపు విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉద్యోగరిత్యా వ్యాపారాలలో వివిధ ప్రాంతాలలో స్థిరపడిన పూర్వపు విద్యార్థులందరు ఎన్నో ఏళ్ళ అనంతరం కలువడంతో వారు ఒకరినొకరు అప్యాయంగా పలుకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డేవిడ్, బాబురావు,సుధాకర్‌గౌడ్, శ్రీనువాసులు, నీకంఠం, రాజారత్నం, పూర్వపు విద్యార్థులు బాబా, ఆలీబాషా, కోటి, చంద్రమోహన్, పాండు, హారికృష్ణ, శాంతిరెడ్డి, రవీంద్రారెడ్డిలతో పాలు పలువురు పాల్గొన్నారు.

# రాతిదూలం పోటీల్లో ఐడియంపల్లి వృషభాలు జయకేతనం

– అట్టహాసంగా రాతిదూలం పోటీలు



**దేవనకొండ, మే04, ప్రభాతవార్త;** మండలంలోని తువ్వదొడ్డి గ్రామంలో కాశిరెడ్డి నాయన ఉత్స వాల్లో భాగంగా ఆదివారం రాతిదూలం పోటీలు గ్రామపెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రాతిదూలం పోటీల్లో 18 జతల వృషభాలు పాల్గొన్నాయి. మొదటి విజేతగా గద్వాల్ జిల్లా వంశీకృష్ణ వృషభాలు 5,400 అడుగులు లాగి మొదటి స్థానంలో నిలిచి రూ.40 వేలు బహుమతిని అందుకున్నాయి. అలాగే రెండో స్థానంలో కర్నూలు జిల్లా తాంద్రపాడుకు చెందిన వరలక్ష్మి వృషభాలు 5187 అడుగులు లాగి రెండో సా ్థనంలో నిలిచి రూ.30 వేలు బహుమతిని అందుకున్నాయి. మూడోస్థానంలో బేతంచర్లకు చెందిన మేకల భానుజ వృషభాలు 5 వేల అడుగులు లాగి రూ.20 వేలు బహుమతిని అందుకున్నాయి. నాలుగు, ఐదో స్థానంలో బుల్స్ శశాంక శ్రేయ వృషబాలు 4800 అడుగులు, వడ్డే మాను ఆంజనేయరెడ్డి వృషభాలు 4800 అడుగులు లాగి రూ.10 వేలు, రూ.5 వేలు చొప్పున 4, 5వ బహుమతులను అందుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ ప్రతియేటా కాశిరెడ్డి నాయన ఉత్స వాల్లో రాతిదూలం పోటీలు చేపడతామన్నారు. వృషభాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రతిభ చాటడం సంతోషంగా ఉందన్నారు. ప్రతిఒక్కరూ గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు.

# వైభవంగా చౌడేశ్వరిదేవి జ్యోతుల ఉత్సవం



**కొత్తపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్తః**

మండల కేంద్రంలో చౌడేశ్వరిదేవి జ్యోతుల ఉత్స వం వైభవంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం అమ్మవారికి పట్టువస్త్రాలు అలంకరణలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం అర్థరాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు గ్రామ వీధుల వెంట జ్యోతులను ఊరేగిస్తు అమ్మవారికి సమర్పించారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి జ్యోతుల మహోత్స వంలో పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

– సీపీఐ జిల్లా కార్యదరి ్శ కామ్రేడ్ బి.గిడ్డయ్య,

**దేవనకొండ, మే04, ప్రభాతవార్త;** యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ జిల్లా కార్యదరి ్శ కామ్రేడ్ బి.గిడ్డయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు అన్నారు. ఈ మేరు ఆదివారం మండలకేంద్రమైన దేవనకొండలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా వాల్ పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతిలో ఈనెల 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరిగే ఏఐవైఎఫ్‌జాతీయ మహాసభకు యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం తిరుపతి నగరంలో నిర్వహించబోయే జాతీయ మహాసభల వేదికగా భవిష్యత్ కార్యాచరణ తీసుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి, యువజనరంగ వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహించాల్సి న తరుణం ఆసన్నమయ్యిందన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులను నిలువునా మోసం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నరసారావు, రైతు సంఘం మండల కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి.రమేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రామాంజనేయులు, ఏఐవైఎఫ్ మండల నాయకులు అబ్బాస్, పరమేష్, రాహుల్, నరేష్, అశోక్, నబి, రసూల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# 6 సంవత్సరాలు దాటిన సిహెచ్‌ఓలను క్రమబద్ధీకరించాలి



**కర్నూలు హాస్పిటల్, మే 4, ప్రభాతవార్తః**

వైద్య ఆరోగ్యశాఖలో ఎన్‌హెచ్‌ఎం కింద సిహెచ్‌ఓలుగా పనిచేస్తున్న గత రెండు సంవత ్సరాలుగా జీత భత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాము. దీనికి సంబంధించి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఏపీఎంసిపి దశలవారిగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా ఈనెల 24, 25 తేదిల్లో విజయవాడ నడిబొడ్డున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సిహెచ్‌ఓలు అందరు మహాధర్నా చేసినప్పటికి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో నిరవధిక సమ్మె 7వ రోజు జిల్లా కేంద్రంలో చేపట్టడం జరిగింది. న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుత నిరసన కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా పరిధిలో సిహెచ్‌ఓలు అందరు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమానికి కాంగ్రెస్ సిటి ప్రసిడెంట్ షేక్ జిలాని బాష హాజరయి మద్దతు ప్రకటించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ వారి సమస్యలను పరిష ్కరించాలని పరిష్కరించకపోగ వారిని భయభ్రాంతులకు గురిచేయడం మంచిదికాదన్నారు. 6 సంవత ్సరాలు దాటిన సిహెచ్‌ఓలను క్రమబద్ధీకరించాలని, ఎన్‌హెచ్‌ఎంలోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని ప్రతినెల శాలరీతో పాటు ఇనె ్సంటివ్ ఇవ్వాలి, ప్రతి సంవత ్సరం 5 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలి ఈ డిమాండ్లు తీర్చేవరకు మేం శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కర్నూలు డిస్ట్రిక్ ప్రసిడెంట్ చందన, వైస్ ప్రసిడెంట్ నాగరాజు నాగంద్ర, ట్రెజరర్ కార్తీక్, జిల్లా సిహెచ్‌ఓలు పాల్గొన్నారు.

# బాబుజగ్జీవన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా రామాంజనేయులు

**ఆస్పరి,మే 4,ప్రభాతవార్త:**



అంబేద్కర్,బాబుజగ్జీవన్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ ఆస్పరి మండల అధ్యక్షునిగా బంగి రామాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యా రని సంస్థ జాతీయ అధ్యక్షులు ఎన్ఎస్ఆర్ రాజు తెలిపారు. ఆదివారం కైరుప్పల గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు మండలంలో ఉన్నటు వంటి సమస్యలను పరిష్కారించేందుకు కృషి చేస్తానని,రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ బీసి మైనార్టీలపై సామూహిక అత్యాచారాలు,హత్యలు జరుగుతున్నాయని అలాకాకుండా గ్రామాలలో ప్రశాంతంగా జీవించేందుకు బాబు జగ్జీవన్ వెల్ఫేర్ సంస్థ పని చేస్తుందని, భాధితులకు న్యాయం జరిగేంత వరకు సంస్థ అండగా ఉంటుందన్నారు. నూతన కమిటీలు ఏర్పాటు చేస్తాని, తనను నమ్మి ఎన్నుకున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీ చిక్కం సుధాకర్,పత్తికొండ డివిజన్ ప్రసిడెంట్ పరమేష్, గుండ్రల వీరభద్రుడు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేర వృత్తికి స్వస్థి పలకండి -ఎస్సై



**తుగ్గలి,మే 4,ప్రభాతవార్త:** మండలంలో నేర వృత్తికి అలవాటు పడినవారు వెంటనే దానికి స్వస్థి పలకాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున హెచ్చరించారు. ఆదివారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జొన్నగిరి పోలీసు స్టేషన్ ఎస్సై రౌడీ షీటర్లకు, చెడు నడత కలిగిన వ్యక్తులకు నేర వృత్తికి స్వస్థిపలికి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు, చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కావున ప్రతి ఒక్కరు సమాజంలో మంచిగా జీవించాలని ఎస్సై కౌన్సిలింగ్ ఇచ్చారు.

# విద్యార్థులు గ్రంథాలయం రావడానికి అలవాటు చేసుకోవాలి

– గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ



**పగిడ్యాల, మే 4,ప్రభాతవార్త :** విద్యార్థులు ప్రతి రోజు గ్రంథాలయానికి రావడానికి అలవాటు చేసుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. ఆదివారం గ్రంథాలయంలో వేసవి పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చివిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రైవేటు స్కూల్ టీచర్ ఎం.స్వామి విద్యార్థులకు సైన్స్ గురించి. అంటువ్యాదుల గురించి వివరించారు. ఆలీబాబా 40దొంగలు అనే కథను గ్రంథాలయ అధికారిణి విద్యార్థుల చేత చదివించి దానిభావనను వివరించారు. క్యారమ్స్, చెస్, క్రికెట్ ఆటలు విద్యార్థులు ఆడుకొన్నారు. విద్యార్థులకు చాక్‌లెట్లు,బిస్కట్లు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ఈసీ గా రాజశేఖర్

**తుగ్గలి,మే 4,ప్రభాతవార్త:**



ఉపాది హామీ పథకం మండల ఇన్‌చార్జ్ కన్సల్టెంట్ ఇంజనీరుగా రాజశేఖర్‌ను నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారని ఏపివో హేమసుందర్ తెలిపారు. తుగ్గలిలో పనిచేస్తున్న ప్రదీప్‌కుమార్ పత్తికొండకు బదిలి కావడంతో టెక్నికల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రాజశేఖర్‌కు ఈసీగా అదనపు భాధ్యతలు అప్పగించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలోని ఉపాధి కూలీలకు వేతనాలు సక్రమంగా అందే విధంగా ఉన్నతాధికారులు, స్తానిక అధికారుల సూచనలు సలహాలతో పని చేసి మండలానికి మంచి పేరు తెస్తానని అందుకు అందరు సహాకరించాలని ఆయన కోరారు.

# స్వర్ణామృతప్రాసనం మందుకు విశేష స్పందన

– 218 మంది చిన్నారులకు స్వర్ణామృతప్రాసనం మందు పంపిణీ

– దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ ఆధ్వర్యంలో చిన్నారులకు మందు వేసిన అవోపా సభ్యులు

– దాత కాకుబాళ్ నగేష్, అవోపా సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసిన చిన్నారులు, వారి తల్లిదండ్రులు




**ఆదోనిలీగల్, మే04, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో మంగళశారం ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవోపా) వారిచే 11వ విడత స్వర్ణామృత ప్రాసనం మందును ఆదివారం పంపిణీ చేశారు. దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ ఆధ్వర్యంలో చిన్నారులకు మందును వేశారు. ఈ సందర్భంగా దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ మాట్లాడుతూ అపురూప రోగనిరోధక స్వర్ణామృత ప్రాసనం మందును 218 మంది చిన్నారులకు అందజేయడం జరిగిందన్నారు. పిల్లలకు ఈ మందు వేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెంచడానికి, మేధాశక్తిని, ఆయుష్షును, చర్మ సౌందర్యాన్ని, మానసిక ఎదుగుదలను పెంచడానికి దోహద పడుతుందన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ఇటీవల నిర్వహించిన మెగా వైద్యశిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. తాను పుట్టిన ప్రాంతమైన ఆదోని ప్రాంత అభివృద్ధికి, పేద ప్రజలకు ఆరోగ్యపరంగా సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. అవోపా సభ్యుల సమన్వయంతో ముందుకెళ్తానని చెప్పారు. ఈ సందర్భంగా అవోపా ఆదోని పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా మాట్లాడుతూ దాత కాకుబాళ్ నగేష్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు మెగా వైద్యశిబిరాలు, చిన్నారులకు స్వర్ణామృతప్రాసనం మందును పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. మానవసేవే మాధవ సేవ అని, సాటి మనిషికి తమవంతుగా సాయపడేందుకు అవోపా ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. స్వర్ణామృత మందును వేయడం ద్వారా తమ పిల్లల ఆరోగ్యం మెరుగు పడిందని పిల్లల తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా దాత కాకుబాళ్ నగేష్‌కు ,అవోపా సభ్యులకు చిన్నారులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవోపా ఆదోని పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, ఆదోని పట్టణ అవోపా కార్యదర్శులు రఘు, కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు రఘు, వెంకటేష్‌బాబు, అవోపా మరియు వామ్ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కరిస్తాం



**మంత్రాలయం, మే 4,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరిస్తామని గ్రామసర్పంచ్ సీతారామిరెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలోని బిసి కాలనీ,ఎస్‌సి కాలనీలలో మొత్తం నాలుగు బోర్లు వేయించారు. సుమారు రూ.2 లక్షల పంచాయతీనిధులతో ఈ బోర్లు వేయించామన్నారు. ఇందులో రెండు బోర్లలో నీరు వచ్చినట్లు తెలిపారు. కావున గ్రామ ప్రజలు తాగునీటిని వృధా చేయవద్దన్నారు. నీటిని పొదుపుగా వాడాలన్నారు. నీటి ప్రాముఖ్యతను గుర్తించి వాడుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోయ తిరుమలచిట్టి, నర ్సయ్య, పరమేష్,హనుమంతు, మాలసూరి,మాదిగ రూబెన్,మాల బజారి,మాల నరసింహులు,ఆటో ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# విధ్యార్థులకు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులే

– ఎంఈఓ ఆదాము వెల్లడి



**మంత్రాలయం, మే 4,ప్రభాతవార్త:**

విధ్యార్థులకు నిజమైన మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులే అని సి.బెళగల్ ఎంఈఓ ఆదాము అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన 2004-05 పదవ తరగతి పూర్వ విధ్యార్థుల కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రాథమిక పాఠశాలలో 26మంది విధ్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముందుగా విధ్యార్థినీ,విధ్యార్థులు తమ మధురమైన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉపాధ్యాయులు తమకు ఏ విధంగా చదువు నేర్పించారో చర్చించారు. సమాజానికి ఏదో విధంగా ఉపాయోగపడినప్పుడే మనకు,మన చదువుకు విలువ ఉంటుందని ఉపాధ్యాయులు తమ ఉపన్యాసంలో సెలవిచ్చారు. ప్రస్తుతం మేమంతా ఉన్నత స్థితిలో ఉన్నామంటే ఉపాధ్యాయులు చెప్పిన చదువు వల్లనే అని విధా ్యర్థులు పేర్కొన్నారు. అనంతరం తమకు చదువులు నేర్పిన ఉపాధ్యాయులను దుశ్శాలువా, జ్ఞాపిక,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముక్కరన్న, పర్వీన్‌భాను టీచర్,గోపాల్,వగరూరు జయరాజు,శ్రీదేవి,కృష్ణమూర్తి,భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నూతన కమిటిలపై.. యువత ఉత్సహాం..!

: సీనియర్ టిడిపి నాయకులకు అవకాశం దక్కేనా
: పార్టీ కోసం పనిచేసినా.. పదవులు ఆశించని నేతలకు వరించెనా
: నియోజకవర్గంలో జరుగుతున్న మండల, పట్టణ కమిటి ఎంపికలపై ఎదురుచూపులు



**ఆత్మకూరు,మే04,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గ గడ్డపై టిడిపి జెండా ఎగరవేస్తామని ఎన్నికల ముందు చెప్పిన మాట నేరవేర్చి నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న టిడిపి పార్టీ కమిటిల ఎంపికలపై యువత ఉత్సహం చూపించేందుకు మొగ్గు చూపుతంది. ఈ నేపథ్యంలోనే శ్రీశైలం నియోజకవర్గంలోని అన్ని మండల, పట్టణాలలో కమిటి అధ్యక్షులను చేర్పు, మార్పులు చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ముఖ్యంగా టిడిపి పార్టీ కోసం జెండా మోసిన నాయకత్వం ఉన్న సీనియర్ పార్టీ నేతలు యువ నాయకులు ఎంతో మంది ఉన్నారు. పదవులు లేకపోయిన కేవలం పార్టీ కోసం పనిచేసే క్యాడర్ ఉన్న నేతలే అధికంగా ఉన్నారని చెప్పవచ్చు. బూత్ కన్వీనర్లు, మండల కన్వీనర్లు, పట్టణ, మండల అధ్యక్షులతో పాటు గ్రామ కమిటిలను వేసేందుకు రంగం సిద్ధం చేశారు. త్వరలోనే ఎంపికైన వారి జాబితాను విడుదల చేయనున్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులు ఎవరిపైన ఉంటాయో అనే విషయం తెలియాల్సి ఉంది. పార్టీ పదవుల కోసం పనిచేసే నేతలు కొందరు ఉంటే ఓటు బ్యాంకు కోసం పనిచేసే నేతలు మరి కొందరు ఉన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా గత రెండు వారాలనుంచి శ్రీశైలం నియోజకవర్గంలో మహనంది, వెలుగోడు, ఆత్మకూరు, శ్రీశైలం, బండిఆత్మకూరు మండలాల వారిగా కమిటిలలో నూతన ఉత్సహం నింపే విదంగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

శ్రీశైలం నియోజకవర్గంలో టిడిపి పార్టీలో పట్టున్న నాయకత్వం వీరిదే.. పార్టీ కోసం పనిచేసే మరో వైపు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు క్యాడర్‌లో ఉంటూ కార్యకర్తలకు భరోసాను కల్పిస్తూ అన్ని విదాలుగా పార్టీ శ్రేయోస్సు కోసం పాటుపడుతున్న శ్రీశైలం నియోజకవర్గంలో టిడిపి పార్టీలో పట్టున్న న్యాయకత్వం వీరిదే అని చెప్పవచ్చు. ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నాపురం గ్రామానికి చెందిన మహనంది రాజేంద్రారెడ్డికి దాదాపు 6గ్రామాలలో మంచి పట్టుఉన్న నాయకత్వం నెలకొంది. ఈ పేరు చెప్పగానే ప్రజలో ఎంతో ఉత్సహాం ఉంటుంది. అయితే వైసిపి అధికార పార్టీ ఉండగానే టిడిపి పార్టీ గ్రామ సర్పంచ్‌గా గెలవడం అందరిని ఆచార్య పరిచింది. ఆయన బార్య మహనంది గంగాదేవి గ్రామ సర్పంచ్‌గా ఉంటూ టిడిపి పార్టీలో మహిళ విభాగంలో ఎన్నికల ముందు కీలకంగా పార్టీ కోసం పనిచేశారు. ప్రస్తుత మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి 16 గ్రామ పంచాయతీలో తనదైన శైలిలో రాజకీయాలు కొనసాగించి ప్రతిపక్ష పార్టీలో ఎన్నో సమ్యలు ఎదుర్కొని టిడిపి పార్టీ కోసం తనదైన శైలిలో కృషి చేశారు. పట్టణ అధ్యక్షుడు జట్టి వేణుగోపాల్, ఇందిరేశ్వరం గ్రామానికి చెందిన వెంకటరావు, బాపణం తాపురం బాబురావు, శివప్రసాద్‌రావు, నల్లకాల్వ గ్రామంలో వెంకటేశ్వరరెడ్డి, గోవర్దన్‌రెడ్డి, సిద్దపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, కురుకుంద గ్రామంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పోచా మల్లికార్జునరెడ్డి, మాజీ ఎంపిటిసి లింగస్వామితో పాటు పలువురు మైనార్టీ సీనియర్ నాయకులు పక్రుద్దిన్, శ్రీపతిరావుపేట సుబ్బారెడ్డి, వెంకటరమణ, కొత్తరామాపురం మురళి వీరితో పాటు పల గ్రామాలలో ఓటు బ్యాంకు ఉన్న నాయకులు అధికంగా ఉన్నారు.

టిడిపి పార్టీ సీనియర్ నాయకుల ఆశావాహుల కళ నేరవేరేనా.. ఎన్ని సంవత్సరాలు గతించిన టిడిపి పార్టీ కోసం పనిచేస్తూ తమ క్యాడర్‌ను కాపాడుకునే విదంగా న్యాయకత్వం కొనసాగిస్తూ ప్రజలో పార్టీ పిరాయింపులు జరిగిన కొందరు సీనియర్ నాయకులు టిడిపి పార్టీ కోసమే పనిచేస్తూ ఆ పార్టీలో కొనసాగారు. పట్టణానికి చెందని ప్రముఖ సీనియర్ న్యాయవాది మాజీ సర్పంచ్ కంచర్ల గోవిందరెడ్డి, వెన్న శ్రీధర్‌రెడ్డి, యుగందం రెడ్డి, పట్టణ మైనార్టీ నాయకులు అబ్దులాపురం బాష, నాగూర్‌ఖాన్, కలిముల్లా, యువ న్యాయకత్వంలో ముందుకు వెళ్తాన్న పస్పిల్‌మున్నా, ఆర్.సతీష్‌బాబు మరికొందరు సీనియర్ నాయకులుగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం టిడిపి పార్టీలో కొనసాగుతున్న కమిటిల ఎంపిక జాబితాలో నియోజకవర్గ స్థాయిలో ఆశావాహుల కళ నేరవేరనుంది.

# పట్టుదలకు ప్రతిరూపం భగీరథ మహర్షి : మంత్రి బీసీ

- శ్రీభగీరథ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి బీసీ



**బనగానపల్లె, మే 4, ప్రభాతవార్త:** శ్రీభగీరథ మహర్షి పట్టుదలకు ప్రతిరూపమైన తన కఠోర తపస్సు గండ్లను భువికి తీసుకువచ్చిన మహనీయుడని రోడ్లు, మరియు భవనాలు, పెట్టుబడులు, మౌళిక సదుపాయాల మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బనగానపల్లె పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ సర్కిల్ నందు శ్రీభగీరథ మహర్షి జయంతివేడుకల్లో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. వారికి బనగానపల్లె సగర (ఉప్పర)సేవా సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి శ్రీభగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ సగరుల కులదైవమైన శ్రీభగీరథ మహర్షి జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా జరపాలని ప్రకటించిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడ ఈరోజు శ్రీభగీరథ మహర్షికి అధికారికంగా పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. సగర కులస్థులందరు ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలని సూచించారు. భగీరథ ప్రయత్నం అనే మాట కూడ పట్టువదలని సంకల్పంతో అనుకున్నది సాధించిన శ్రీభగీరథ మహర్షి వల్ల వచ్చిందన్నారు. శ్రీభగీరథ మహర్షి తన ముత్తాతలకు స్వర్గ ప్రాప్తి కలిగించేందుకు శివుని గురించి తపస్సు చేయగా పరమశివుడు గంగాదేవిని తన జూటా జూటాంలో బంధించి భగీరథని ప్రార్థనతో ఒక పాయను నేలపైకి వదిలాడన్నారు. ఆవిధంగా భగీరథ మహర్షి గంగను భూమిపైకి తెచ్చి అందరికి ఆరాధ్యదైవంగా మారాడన్నారు. ఎంతో గొప్ప చరిత్ర ఉన్న శ్రీభగీరథ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందనా న్నరు. ఇకా ్వ వంశానికి చెందిన శ్రీరాముని వారసులుగా సగర ఉప్పరులు శ్రీభగీరథ మహర్షిని తమ కులదైవంగా పూజిస్తున్నారని అన్నారు. సగరుల అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈసందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి శ్రీభగీరథ మహర్షి జ్ఞాపకం అందజేసి శాలువ పూలమాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గ సగర ఉప్పర సంగీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గజ్జ లింగేశ్వర స్వామి మహోత్సవం



**ఆదోని రూరల్ మే 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్ద హరివాణం గ్రామంలో వెలిసిన శ్రీ గజ్జి లింగేశ్వర స్వామి మహోత్సవం ఘనంగా నిర్వహించారు 12 సంవత్సరాలకు ఒక్కసారి జరిగే శ్రీ గర్జ లింగేశ్వర స్వామి 5వ భండార మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పాల్గొని స్వామివారికి మరియు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన వధూవరులను ఆశీర్వదించిన అనంతరం గ్రామ ప్రజలు ఆదోని ఎమ్మెల్యే డా పీవీ పార్థసారథి వాల్మీకి శాలువా పూలమాలతో సన్మానం చేశారు

## భగీరథమహర్షిని స్మరించకోవడం అందరి బాధ్యత



**నంద్యాల, మే 4, ప్రభాతవార్త ప్రతినిధి**

గంగను దివి నుంచి భువికి దిగివచ్చేలా చేసి భగీరథమహర్షిని స్మరించుకోవడం అందరి బాధ్యతని రాష్ట్రన్యాయ, మైనార్టీ సంక్షేమశాఖామంత్రి ఎన్ఎండి.ఫరూక్ సూచించారు. నంద్యాల పట్టణంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా బిసి వెల్ఫేర్ కార్యాలయంలో నిర్వహించిన భగీరథమహర్షి జయంతి వేడుకల్లో మంత్రి ఎన్ఎండి.ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ భగీరథుడు వారి పూర్వ పితామహులకు స్వర్గపాప్తి కల్పించుటకు దివి నుంచి గంగను భువికి దిగివచ్చేలా చేశారన్నారు. ఆ మహా ప్రయత్నం చేసి జలంను భూమిపైకి తెచ్చిన ఆ మహానీయుడిని జయంతి సందర్భంగా ఘనంగా స్మరించుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి.ఫయాజ్, జిల్లా బిసి సంక్షేమ అధికారిఇ ఓబులేసు,నంద్యాల జిల్లా సగర సంఘం అధ్యక్షులు ఉప్పరిసురేష్‌కుమార్, సగరసంఘంనాయకులు టి.వై.శివయ్య, బాలరాజు, బాలాజి, చిన్నయ్య, ఇతర సంఘనాయకులు, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆలయ పునఃనిర్మాణానికి మంత్రి భూమి పూజ



**బనగానపల్లె, మే 4, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని భానుముక్కలలో శ్రీకోట్రాల వెంకటేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణానికి రూ.6 కోట్ల వ్యయంతో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదివారం భూమి పూజ చేశారు. అర్చకులు వేదమంత్రాల మధ్య బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డి శాస్రోక్తంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

- కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కర్నూలు విద్య, మే 4, ప్రభాతవార్త:** వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధిగా నియమితులైన షేక్ హాఫిజ్ మహమ్మద్ ఇలియాస్ వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డిని తన గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ పూలమాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు పదవులు వస్తాయి. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని కాటసాని రాంభూపాల్‌రెడ్డి సూచించారు.



# పట్టణ ప్రజలకు వేసవి దాహం తీర్చేదుకు.. బోర్లు మంజూరు

: శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధి
: ఆత్మకూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎం ఎ రషీద్ ఆధ్వర్యంలో నూతన బోర్లకు భూమి పూజ

**ఆత్మకూరు మే 4 ప్రభాతవార్త** వేసవికాలం పట్టణ ప్రజల దాహం తీర్చేందుకు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో, రూ"10 లక్షల రూపాయలతో 7 బోర్లు నూతనంగా వెయ్యడం జరుగుతుందని ఆత్మకూరు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎం ఏ రషీద్ తెలిపారు ఆదివారం పట్టణంలోని సిద్ధపల్లి రాస్తా సమీపంలోని మంచినీటి బావి దగ్గర నూతన బోర్లకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎం.ఏ. రషీద్ మాట్లాడుతూ, వేసవికాలని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు మంచినీటి సౌకర్యం తలెత్తకుండా ముందస్తుగానే ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని అన్నారు ముఖ్యంగా పట్టణంలోని సిద్ధపల్లి రస్తా సమీపంలోని మంచినీటి బావి దగ్గర 3 బోర్లు, వడ్ల రామపురం రస్తాకు మంచినీటి బావి దగ్గర, 2 బోర్లు గరీబ్ నగర్ సమీపంలో మరో 2 బోర్లు వేయడం జరిగిందని తెలియజేశారు మొత్తం 7 బోర్లు వేసే విధంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఆమోదం తెలిపిన విధంగా నిధులు మంజూరు కావడంతో 10 లక్షల రూపాయలతో నూతన బోర్లు వేయడం జరుగుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్ కాంట్రాక్టర్ వెన్న శ్రీధర్ రెడ్డి మున్సిపల్ వాటర్ ఇంజనీరింగ్ విభాగం ఏఈ ఆయుబ్ వాటర్ మాన్ ప్రసాద్ రాజేష్ మరియు తదితరులు పాల్గొన్నారు



## కడుపునొప్పి తాళలేక బాలిక ఆత్మహత్య



**బనగానపల్లె, మే 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పత్తేనగర్ గ్రామానికి చెందిన మద్దయ ్య కుమార్తె మమత (16) బాలిక పేడ అలికే పొడి సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ ఐ దుగ్గిరెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు 10వ తరగతి వరకు చదువుకున్న మమత ఇంటి వద్దే ఉంటుందని ఆదివారం కడుపు నొప్పి తీవ్రత భరించలేక ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. తండ్రి మద్దయ ్య ఫిర్యాదు మేరకు కేసు మోదుచేసి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## చంద్రన్న బీమా 10 లక్షలు అందజేత..

**ఆదోని మే 4 ప్రభాతవార్త :** ఆదోని టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడుని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడుని ఆదివారం కుప్పకల్ గ్రామస్తులు కలవడం జరిగింది, గత నెలల క్రితం పాండవగల్ దగ్గర ఇద్దరు భార్యాభర్తలు పూజారి ఈరన్న, పూజారి ఆదిలక్ష్మి రోడ్డు యాక్సిడెంట్లో మరణించారు,వాళ్లకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్నందున,ఆదోని తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మీనాక్షినాయుడు వాళ్ళ సభ్యత్వానికి సమందించిన వివరాలు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకెళ్లి, వాళ్లకు ప్రమాద బీమా కింద ఒక్కోకిరికి 5లక్షల రూపాయలు, అనగా మృతి చెందిన ఇద్దరికి కలిపి అక్షరాలా 10లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది.సహాయసాకారాలు అందించిన మీనాక్షినాయుడుకీ, ఆ గ్రామంలోని పెద్దలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. కుప్పగల నాయకులు షణ్ముఖ బొజ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లన్న క్షేత్రంలో భక్తుల రద్ది

**శ్రీశైలంప్రాజెక్టు,మే04,ప్రభాతవార్త** అష్టదశ జ్యోతిర్ ్లంగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని రద్దిని తలపించాయి.భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది.భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు.ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి.అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తిశ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.ఈ నేపధ్యాంలోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకో ంది.ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం భక్తులకు అలస్యంగా సాగుతుంది.ఎక్కడ చూసి భక ్తులు కిక్కిరిసిపోయారు.మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాదికారి యం.శ్రీనివాసరావు ఏర్పాట్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకున్నారు.



## గంగను భువికి తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి



**ఆదోని మే 4 ప్రభాతవార్త :** భగీరథ మహర్షి జయంతి సందర్భంగా సగర ఉప్పర కులస్తులకు ఆంధ్రప్రదేశ్ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె అది కృష్ణమ్మ శుభాకాంక్షలు తెలిపారు. భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని కృష్ణమ్మ గుర్తుచేశారు. ఈ మేరకు కృష్ణమ్మా మాట్లాడుతూ గంగను భువికి తెచ్చిన ఆ మహనీయుడిని స్మరించడం, పూజించడం మనందరి కర్తవ్యమని తెలిపారు. ఏదైనా సాధించాలనే పట్టుదలకు భగీరథ ప్రయత్నం ఒక స్ఫూర్తి అని ఆమె పేర్కొన్నారు భగీరథుని స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం సాగునీటి రంగాన్ని ప్రాధాన్యతగా తీసుకుందని అన్నారు. పోలవరం ప్రాజెక్టును సాకారం చేసి భగీరథుని కలను నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. భగీరథ మహర్షి జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించడం మన సంస్క ృతిపై గౌరవానికి నిదర్శనమని కృష్ణమ్మ అన్నారు

## మాతా పరమేశ్వరి ఆలయంలో 37వ జాతర మహోత్సవాలు

- వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు




**ఆదోనిలీగల్, మే02, ప్రభాతవార్త;** పట్టణంలోని ఎంఎం కాలనీలో వెలిసిన శ్రీ మాతా పరమేశ్వరిదేవి 37వ జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. రెండో రోజు ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి గంగపూజ చేసి సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో మాతా పరమేశ్వరిదేవి, రేణుక ఎల్లమ్మ అమ్మవారి కథలను భక్తులకు క్లుప్తంగా వినిపించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, సుబ్బన్న, దండోరా కొండయ్య, రంగస్వామి, చంద్రయ్య, చక్రదారి, బాలాజీ, కాలనీ యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

## రోకియాబి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి




**వెలుగోడు, మే 4, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణ శ్రీమతి రోకియాబి, వుశేన్‌షా వలి ఉరుసు సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకుముందు వెలుగోడు మండల టిడిపి నాయకులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి పుష్పగుచ్చం ఇచ్చి బానసంచా కాలుస్తు ఘనస్వాగతం పలికారు. దర్గా కమిటీ సభ్యులు బుడ్డారాజశేఖర్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమతి రోకియాబి గుమ్మత్తుపై శాదర్ కప్పి, పూలమాలవేసి ప్రత్యేక ప్రార్థన చేశారు. రోకియాబి, వుశేన్‌సా దయ వల్ల వెలుగోడు మండల ప్రజలు సుఖశాంతులతో అయురాగ్యోలతో ఆనందంగా ఉండాలన్నారు ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, బియ్యం ముర్తుజా, రఘుస్వామి రెడ్డి, మోమిన్ రసూల్, ఖలిలుల్లాఖాన్, సిబిఎన్ వుశేన్, సయ్యద్, అబ్దులాపురం బాషా, జనసేన నాయకులు చాంద్ బాషా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు,మే04,ప్రభాతవార్త** లోక కల్యాణం కొసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# చెన్నకేశవ స్వామి అలయంలో రూ 2.21కోట్లతో జీవనోద్ధరణ పనులు



**పేరుసోమల నంద్యాల, మే 4,ప్రభాతవార్తప్రతినిది :** బనగానపల్లె నియోజక వర్గంలోని పేరుసోముల గ్రామంలో వెలసిన చెన్నకేశవ స్వామి అలయ జీవనోద్ధరణ పనులకు టిడిటి నిదుల నుండి రూ 2.21కోట్లతో పనులు చేపట్టామని మంత్రి బిసి జనార్దనరెడ్డి అన్నారు. అదివారము నంద్యాల జిల్లా పేరుసోముల గ్రామంలో వెలసిన చెన్నకేశవ స్వామి అలయంలో రూ 2.21కోట్లతో చేపట్టనున్న జీవనోద్ధరణ పనులకు మంత్రి బిసి జనార్దనరెడ్డి భూమి పూజ చేశారు.ఈసందర్భముగా గ్రామ నాయకులు సురేస్‌రెడ్డి శంఖరరెడ్డిల అద్వర్యంలో మంత్రి బారీ స్వాగతము పలికారు. అనంతరము అలయంలోకి వెళ్లగనే అలయ మర్యాదల ప్రకారము మంత్రికిఇ పూర్ణ కుంభముతో పూజారులు స్వాగతము పలికారు.అనంతరమజీవనోద్ధరణ పనులకు మంత్రి భూమి పూజలు చేశారు ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ ఈ చెన్నకేశవ స్వామిదేవాలయం పురాతనమైన దేవాలయం కాబట్టి ఫ్లోరింగ్ పూర్తిగా దెబ్బతిన్నడముతో పాటు దేవాలయం విమానాల నిర్మాణం అలయం చుట్టూ ప్రకారము మరియు ద్వజస ్థంభము శిథిలాఇవస్థకు చేరుకునకన పరిస్థితి ఈ నేపద్యములోగ్రామ పెద్దలు చెన్నకేశవ స్వామి దేవాలంలోఅయా నిర్మాణాలను పునరుద్దిరించాలని నా దృష్టికి తీసుకురావడము జరిగిందన్నారు.దీనితో అయలంలో ఫ్లోరింగ్ విమానాల నిర్మాణం ప్రాకారం ద్వజ స్థంభము పనులకొరకుతిరుపమల తిరుపతి దేవస్థానము శ్రీవాని ట్రస్టు నుంచి రూ 2.21కోట్లు మంజూరు చేయడముజరిగిందన్నారు. నేను మంత్రిగా ఉన్నవేళ ఈ దేవాలయాలన్ని పునరుద్దరణ పనులు నాచేతుల మీదుగా జరుగుతుండటము అంతా అ భగవత్ సంకల్పమే అన్నారు. నేడు చేపట్టిన ఈపనులను సాద్యమైనంత త్వరలో పూర్తి చేయడము జరుగుతుందన్నారు. పేరుసోమలచెన్నకేశవస్వామి అలయ జీవనోద్ధరణ పనులకు సహకరించిన దాతలకు గ్రామ ప్రజలకు మనస్పూర్తిగా అబినందనలు తెలియచేస్తునా ్ననన్నారుఇంతటి మమత్తరమైన పురాతనమైన దేవాలయానికి దాతలు చేదోడుగా నిలవడము ఎంతో అబినందనీయమన్నారు. ప్రభుత్వం లో అర్థికంగా ఇబ్బందులున్న నేపద్యములోదాతలు ముందుకు వచ్చి అయల అబివృద్దికి కృషి చేయడము సంతోషి తగ్గవిషయమన్నారు.

**ఇక్కడున్న కోనేరు అబివృద్దికి సహకరిస్తా-మంత్రి**

పేరుసోముల గ్రామంలోఉన్నటువంటి పురితన శివాలయాన్ని ఈసందర్భము మంత్రి పరిశీలించారు వర్షము వస్తే గోడల నుండి నీరు కారుతోందని శివాలయ అబివృద్దికి సహకరించాలని గ్రామస్తులు మంత్రి దృష్టికిఈసుకోచ్చారు. ఎన్నో దశాబ్దాల కాలం నాటి కోనేరు నేడు మట్టితో పూడి పోయి ఉండటాన్ని గ్రామస్తులుమంత్రి దృష్టికితెచ్చారు. దేవాదాయ శాఖ అదికారలతో మాట్లాడి కోనేరు అబివృద్దికి కూడా సహకరిస్తానని చెప్పారు.

**పరదేశీ లాలమ్మకు సత్కరించిన మంత్రి**

పేరుసోమల చెన్నకేశవ స్వామి అలయంలో స్వీపరుగా పని చేస్తున్న లాలమ్మను మంత్రి బిసిజనార్దనరెడ్డిని శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.అలయ జీవనోద్దరణ పనులకు 70సంవత్సరాలు పైబడిన లాలమ్మకు రూ 25వేలు ఇవ్వడము దాతలు అందరికి ఎంతో అదర్శమని మంత్రి తన సంతోషాన్ని తెలియజేశారు

